# స్వచ్ఛ కరీంనగర్‌కు ముందుకు రావడం అభినందనీయం

## - కరీంనగర్ ఎంపీ బి.వినోద్‌కుమార్




**కరీంనగర్ సిటీ, మార్చి 23 (జనంసాక్షి) :** బాల వికాస సమితి, చోళమండలం కంపెనీలు సంయుక్తంగా స్వచ్ఛ కరీంనగర్ పథకాన్ని చేపట్టడం అభినందనీయమని కరీంనగర్ ఎంపీ బి.వినోద్ కుమార్ తెలిపారు. కరీంనగర్‌లోని ప్రతిమ హోటల్‌లో చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్, ఫైనాన్స్ కంపెనీ స్వచ్ఛభారత్ కార్యక్రమ నిర్వహణకు మంజూరు చేసిన రూ.97 లక్షల విరాళ చెక్కును ఎంపీ, జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ చేతుల మీదుగా సోమవారం బాలవికాస స్వచ్ఛంద సంస్థకు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో సేవలు చేస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్న బాల వికాస సంస్థ, చోళమండలం కంపెనీలు స్వచ్ఛ కరీంనగర్ పథకాన్ని విజయవంతంగా నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పథకానికి తెలంగాణ సర్కార్ సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా కరీంనగర్ బస్టాండ్‌లో ఏర్పాటు చేసే ఈ-టాయిలెట్ ఒక కొత్త ఒరవడికి నాందిగా నిలుస్తుందని తెలిపారు. బాల వికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి, హెడ్ అగ్రి రూరల్ బిజినెస్ కన్నన్, డిప్యూటీ మేనేజర్ మహ్మద్ మౌవియా, హేమంతకుమార్, లత, మంజుల, ఎంపిక చేసిన గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు పాల్గొన్నారు.